
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 32.0 | కనిష్ఠం : 24.0

ANDHRAJYOTHY

5



నాగర్‌కర్నూల్

జిల్లా వార్తలు

ఆదివారం 18 ఆగస్టు 2024

డీసీసీబీ చైర్మన్‌గా ఎవరు?




డీసీసీబీ కార్యాలయం



- నిజాంపాషా రాజీనామాతో కొత్త చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ
- విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, మంజులారెడ్డి పోటీపడుతున్నట్లు సమాచారం
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 28తో ముగియనున్న ప్రస్తుత పాలకవర్గం గడువు
- కొత్త చైర్మన్ ఎన్నిక కోసం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం

మహబూబ్‌నగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీబీకి కొత్త చైర్మన్ ఎవరు అవుతారనే విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఈ డీసీసీబీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. మొత్తం సొసైటీలను అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. షెడ్యూల్ ప్రకారం ఈ ఎన్నికలకు మరో ఆరు నెలలు గడువు ఉంది. డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న చిట్యాల నిజాంపాషా గత నెల చివరి తేదీన తన పదవికి రాజీనామా చేశారు. రెండేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తనకు ఆరోగ్యం సహకరించడం లేదని పదవిని వదులుకున్నారు. ఎప్పుడో ఆయన పదవి నుంచి దిగిపోతాడని ప్రచారం జరిగినప్పటికీ అలాగే నెట్టుకుంటూ వచ్చారు. అయితే ఇప్పుడు ఆయన రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో ఎవరు చైర్మన్ అవుతారనే విషయంలో మాత్రం అందరికీ ఆసక్తి నెలకొంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నీ రైతులకు అనుబంధంగా పని చేస్తాయి. ఇందులో పదవులు ఉన్నవారిలో కూడా మెజారిటీ రైతులేనని చెప్పొచ్చు. ప్రస్తుత చైర్మన్ రాజీనామా చేయగా.. దాని కోసం రాష్ట్ర సహకార శాఖ నుంచి నోటిఫికేషన్ వెలువడితేనే కొత్త చైర్మన్‌ను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నీ దాదాపు అధికార పార్టీ కనుసన్నల్లోనే పని చేస్తాయి. సభ్యులు, డైరెక్టర్లలో మెజారిటీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే అయినప్పటికీ.. కాంగ్రెస్‌కు సంబంధించిన మంత్రులు, ముఖ్యనాయకుల మద్దతు కోసం పలువురు డైరెక్టర్లు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రయత్నాలు చేస్తున్న వారిలో కొందరు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరిపోగా.. కొందరు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారు.



మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి



కోరమోని వెంకటయ్య

రాజీనామా చేసి 17 రోజులు..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో దాదాపు 77 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత కూడా ఇంకా ఉమ్మడిగా కొనసాగుతున్న ఏకైక సంస్థ ఇదేనని చెప్పొచ్చు. జిల్లా పరిషత్‌లు కూడా గత ఎన్నికల సమయంలోనే విభజన కాగా.. కేవలం డీసీసీబీ అలాగే కొనసాగుతోంది. బైలా మార్చడమో లేక చట్టం చేయడమో చేస్తే తప్ప, ఈ విభజన జరిగే అవకాశం లేదు. అయితే 77 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 15 మంది డైరెక్టర్లుగా ఉంటారు. ఇందులో ఏ క్లాస్ డైరెక్టర్లు 12 మంది కాగా.. బీ క్లాస్ డైరెక్టర్లు మరో ముగ్గురు ఉన్నారు. ఏ క్లాస్ డైరెక్టర్లంటే వ్యవసాయ సహకార సంఘానికి చెందిన వారు. బీ క్లాస్ డైరెకర్లు ఇతర సహకార సంఘాలకు చెందిన వారు. వీరికి ఓటు హక్కు ఉంటుంది కానీ.. వారు పోటీలో ఉండటానికి అర్హత ఉండదు. కేవలం ఏ క్లాస్‌లో ఉన్న 12 మంది డైరెక్టర్లు మాత్రమే పోటీ చేయాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో మెజారిటీ పాలక వర్గాలను దక్కించుకున్న బీఆర్ఎస్ పార్టీ.. తమ అభ్యర్థిగా చిట్యాల నిజాంపాషాను ఎంపిక చేసి, చైర్మన్‌గా ఎన్నుకుంది. కోరమోని వెంకటయ్యను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. చైర్మన్ నిజాంపాషా గత నెల 31వ తేదీన తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటికి దాదాపు 17 రోజులు అయినప్పటికీ.. ఇంకా కొత్త చైర్మన్ ఎన్నికపై ఎలాంటి దృష్టి సారించలేదు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం కొంతమంది డైరెక్టర్లతో సమావేశమైనట్లు తెలుస్తోంది. ఎన్నికకు ఎప్పుడు నోటిఫికేషన్ ఇస్తారో? ఎప్పుడు ఎన్నిక ఉంటుందోనని డైరెక్టర్లు ఎదురుచూస్తున్నారు.



కంకటి మంజులారెడ్డి

ఆరు నెలల పదవి కాలానికి గాను.. చైర్మన్ పదవి కోసం ముగ్గురు డీసీసీబీ డైరెక్టర్లు పోటీ పడుతున్నారు. ఈ ముగ్గురు కూడా నిజాంపాషా ఎన్నిక సమయంలో చైర్మన్ గిరిని ఆశించినవారే కావడం విశేషం. ఆరు నెలలకు ఇది వృథా ప్రయాసే. అయినప్పటికీ.. వచ్చే పాలకవర్గం నాటికి బలంగా తయారై ఎన్నికల్లో మళ్లీ పదవిని పొందొచ్చనే ఆలోచనలో ఉన్నారు. మహబూబ్‌నగర్ పీఏసీఎస్ చైర్మన్ అయిన కోరమోని వెంకటయ్య గతంలోనే చైర్మన్ పదవిని ఆశించారు. అయితే కొన్ని రాజకీయ సమీకరణాలు, మంత్రుల ప్రాబల్యం వల్ల ఆయనకు పదవి దక్కలేదు. వైస్ చైర్మన్ పదవి లభించింది. ఇప్పుడు ఆయన చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. అలాగే వనపర్తి జిల్లా పానగల్ పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఉన్న మామిళ్లపల్లి

ముగ్గురి మధ్యలో పోటీ..

విష్ణువర్ధన్‌రెడ్డి కూడా ఈ పదవిని ఆశిస్తున్నారు. ఆయన కూడా గతంలో సీరియస్‌గా ప్రయత్నించారు. జూపల్లి కృష్ణారావు నియోజకవర్గమే అయినప్పటికీ వారిద్దరి మధ్య పలు మార్లు విభేదాలు, పలు సందర్భాల్లో స్నేహ సంబంధాలు ఉన్నాయి. మరి ప్రస్తుత పరిస్థితి ఏంటి? పోటీలో ఉంటే మంత్రి సహకరిస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మరో పోటీదారు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మేకగూడ పీఏసీఎస్ చైర్‌పర్సన్ కంకటి మంజులారెడ్డి అనే ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె పోటీ పడుతున్నప్పటికీ.. ఆమెకు ఎంత మంది డైరెక్టర్లు మద్దతు ఇస్తారో వేచిచూడాలి. రంగారెడ్డి జిల్లా పరిధిలో ఈ డీసీసీబీకి సంబంధించిన పీఏసీఎస్‌లు తక్కువగానే ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి విభజన అయిన తర్వాత సంబంధాలు కూడా బాగా దెబ్బతిన్నాయి. మరి ఆమె డైరెక్టర్ల మద్దతు ఎలా కూడగడతారో వేచి చూడాలి. మొత్తం 15 మంది డైరెక్టర్లలో 12 మందికి పోటీ అవకాశం ఉండగా.. అందరికీ ఓటు వినియోగించుకోవచ్చు. అధికారికంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినవారు ఇప్పటివరకు ముగ్గురే కావడం విశేషం.

గట్టు ఎత్తిపోతల సామర్థ్యం పెంపునకు చర్యలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వ సలహాదారుతో కలిసి పనుల పరిశీలన



గట్టు ఎత్తిపోతల పనులను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

గట్టు, ఆగస్టు 17: గట్టు ఎత్తిపోతల పథకం సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గట్టు ఎత్తిపోతల పథకం పనులను ప్రభుత్వ సాగునీటి సలహాదారు ఆదిత్యనాథ్, స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరితతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం 1.32 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ రిజర్వాయర్‌ను భవిష్యత్ అవసరాల దృష్ట్యా టీఎంసీలను పెంచడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 20 నుంచి 25 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించడానికి వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని చెప్పారు. పథకం సామర్థ్యం పెంచడం వల్ల భవిష్యత్‌లో తాగు, సాగు నీటి కోసం ఇతర రాష్ట్రాలను బతిమిలాడే అవకాశం ఉండదన్నారు. ప్రస్తుతం పనులు ఏ మేర జరగాయని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈఈ రహీముద్దీన్,

పోటాపోటీగా వాహనాలు

ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి గట్టు ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్తున్న సమయంలో మంత్రి కాన్వాయ్‌లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణామోహన్‌రెడ్డి వాహనాలు పోటాపోటీగా వెళ్లాయి. మేము ముందంటే.. మేము ముందు అన్నట్లు వాహనాలు వెళ్లాయి. రాయపురం స్టేజీ సమీపంలో ఒక వర్గం వారికి సైడ్ ఇవ్వలేదని మరో వర్గం వారితో ఘర్షణ పడ్డారు. దీంతో కాన్వాయ్‌లో కాస్త ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను సమన్వయం చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన స్కార్పియో వాహనం అద్దం కాస్త డ్యామేజ్ అయినట్లు గుర్తించారు.

చివరి ఆయకట్టు వరకు నీళ్లు

ధరూరు: గద్వాల నియోజకవర్గంలోని రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం పెంచేందుకు ఇరిగేషన్ అధికారులతో చర్చించి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రేవులపల్లి జెన్‌కో ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని రైతులకు రెండు పంటలకు నీటి కొరత లేకుండా, చివరి ఆయకట్టు వరకు నీరందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగు టీఎంసీల కెపాసిటీ గల ర్యాలంపాడు రిజర్వాయర్‌ను ప్రస్తుతం 1.5 కెపాసిటీల నీటినే నింపుతుండటంతో నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ దాదాపు 700 మీటర్ల వరకు లీకేజీల సమస్య ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాలకు ఎప్పుడైనా ప్రమాదం సంభవించొచ్చని, ఆ సమస్యలను త్వరగా పరిశీలించి నీటి సామర్థ్యం పెంచేలా ప్రభుత్వ సలహాదారుడితో చర్చించానన్నారు. ఈ విషయాలను ప్రభుత్వ సలహాదారు, ఇరిగేషన్ శాఖల అధికారులు ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు.

త్వరలోనే ర్యాలంపాడు మరమ్మతు పనులు: ఎమ్మెల్యే

ధరూరు: ర్యాలంపాడు రిజర్వాయర్ మరమ్మతు పనులను త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్‌తో కలిసి ఎమ్మెల్యే శనివారం రిజర్వాయన్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ లీకేజీ సమస్యను పరిష్కరించాలని, సామర్థ్యం నాలుగు నుంచి పది టీఎంసీలకు పెంచాలన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ సలహాదారుడికి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారు.

పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి

- కలెక్టర్ బదావత్ సంతోష్



రాఖీ కట్టేందుకు వచ్చిన చిన్నారులతో కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలోని పోడు భూముల్లో సుదీర్ఘకాలం పాటు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకుని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్‌గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు రాఖీ కట్టిన చిన్నారులు

అన్నాచెల్లెళ్ల అనుబంధనానికి ప్రతీక రక్షాబంధన్ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం రక్షాబంధన్‌ను పురస్కరించుకుని కలెక్టర్‌కు చిన్నారులు ఆయన చాంబర్‌లో శనివారం రాఖీలు కట్టారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులకు విద్యార్థులు రాఖీలు కట్టారు. అనంతరం చిన్నారులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. బాగా చదువుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని మహిళా సోదరీమణులందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడీ, డీఈవో గోవిందరాజులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల బంద్ విజయవంతం

- ఐఎంఏ పిలుపు మేరకు అన్ని ఆస్పత్రుల్లో నిలిచిన వైద్య సేవలు
- పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన వైద్య విద్యార్థులు
- తెలంగాణ చౌరస్తా వద్ద మానవహారం
- కలెక్టర్, ఎస్పీలకు వినతి

మహబూబ్‌నగర్ (వైద్య విభాగం) ఆగస్టు 17: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 24 గంట ఓపీ సేవల బంద్ విజయవంతం అయ్యింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలో అత్యవసర సేవలు మినహాయించి మిగతా ఓపీ సేవలు నిలియిపోయాయి. వైద్య విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో భారీ మానవహారం చేపట్టారు. అనంతరం కలెక్టర్, ఎప్పీలకు వినతిపత్రాలను సమర్పించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు తమ దవాఖానాల ముందు బంద్‌కు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాయి. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులతో పాటు ఫార్మసి, నర్సింగ్, ఫిజియోథెరపి కళాశాలలు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, ఆర్ఎంపీ క్లీనిక్‌లు సైతం స్వచ్ఛందంగా తమ సేవలను నిలిపివేశాయి. అయితే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ఎస్వీఎస్ ఆస్పత్రులలో మాత్రం కేవలం ఎమర్జెన్సీ, ఐసీయూ సేవలను మాత్రం కొనసాగించారు.

వైద్య విద్యార్థుల భారీ ర్యాలీ

మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ, ఎస్వీఎస్ వైద్య కళాశాలలతో పాటు ఫిజియోథెరపి, నర్సింగ్, ఫార్మసీ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల డాక్టర్లు జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో సమావేశం అయ్యారు. అక్కడ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించి, అక్కడి నుంచి ర్యాలీగా తెలంగాణ చౌరస్తాకు వెళ్లారు. నిందితుడికి శిక్షపడాలని, మహిళలపై దాడులు అరికట్టాలని ప్లకార్డులు ప్రదర్శించుకుంటూ నినాదాలు చేశారు. వారి నినాదాలతో పట్టణమంతా హోరెత్తింది.

మానవహారం

వైద్య విద్యార్థులతో పాటు డాక్టర్లు సైతం అధిక సంఖ్యలో తెలంగాణ చౌరస్తాకు చేరుకొని భారీ మానవహారం నిర్వహించారు. పలువురు డాక్టర్లు మాట్లాడుతూ జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు. ఇది ఒక్క డాక్టర్‌పై జరిగిన హత్యాచారం కాదని, యావత్ భారత మహిళలకు జరిగిన హత్యాచారంగా భావించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నిందితుడికి పడే శిక్ష భవిష్యత్తులో ఎవ్వరు కూడా మహిళలపై చేయివేయడానికే భయపడే విధంగా ఉండాలని అన్నారు. నిందితున్ని బహిరంగంగా ఉరితీయాలని విద్యార్థులు ముక్తకంఠంతో నినదించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ విజయేందిరబోయి, ఎప్పీ జానకిలకు వినతిపత్రాలు సమర్పించారు. తమ డిమాండ్ కోల్‌కతా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు.



జనరల్ ఆస్పతి నుంచి ర్యాలీగా వెళ్తున్న డాక్టర్లు, వైద్యవిద్యార్థులు

ఇబ్బందులు పడ్డ జనం

వైద్య సేవల బంద్‌తో మారుమూల ప్రాంతాల నుంచి ఆస్పత్రులకు వచ్చిన వారు ఇబ్బంది పడ్డారు. అన్నిచోట్లా ఓపీ సేవలు బంద్ చేయడంతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లారు. కానీ అక్కడ సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి అనుమతించలేదు. డాక్టర్లు లేరని, ఓపీ సేవలు బంద్ అని చెప్పడంతో చేసేదేమి లేక వెనుతిరిగారు. అయితే క్యాజువాలిటీలో మాత్రం కొన్ని ఎమర్జెన్సీ సేవలు అందించారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్, నాయకులు డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ సంపత్, డాక్టర్ విజయ్‌కాంత్, డాక్టర్ శ్యామ్యూల్, డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ కిరణ్‌ప్రకాశ్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డిలతో పాటు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





రాస్తారోకోతో నిలిచిన వాహనాలు, జరిగిన అఘాయిత్యాన్ని కళ్లకు కట్టేలా ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

కాంగ్రెస్ మహారాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జిగా వంశీచంద్‌రెడ్డి



వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఆగస్టు 17: త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రకు కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జిగా ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ వార్‌రూమ్ చైర్మన్ కేసీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వంశీచంద్‌రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినా అధిష్ఠానంతో ఆయనకున్న సత్సంబంధాల కారణంగా పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర ఎన్నికలు ముగిసేవరకు చల్లా ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా కొనసాగనున్నారు.

ప్రాజెక్టులలోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో నమోదు

గద్వాల, ఆగస్టు 17 : కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండుకున్నాయి. రెండు రోజుల నుంచి కురుస్తున్న తేలికపాటి వర్షాలతో స్వల్పంగా వరద వస్తోంది. శనివారం ఆల్మటి పూర్తి సామర్థ్యం 129 టీఎంసీలు కాగా ప్రస్తుతం 128.19 టీఎంసీలకు చేరింది. 22,432 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 15 వేల అవుట్ ఫ్లో ఉన్నది. నారాయణపూర్ పూర్తి సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 37.38 టీఎంసీలు ఉన్నది. 20 వేలు క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా రెండు గేట్లు ఎత్తి 10,640 క్యూసెక్కులు, జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 4,667 క్యూసెక్కులు విడుదల అవుతోంది. జూరాల ప్రాజెక్టు 9.35 టీఎంసీలకు చేరుకున్నది. ప్రాజెక్టులోకి 30 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అందులో భీమా నది నుంచి 10 వేల క్యూసెక్కులు వస్తోంది. జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 31,806 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లోగా 34,496 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 61,424 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 1,050,531 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 68,549 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా 195.21 టీఎంసీలు నిల్వ ఉన్నది.

రాఖీ పూలు

పాలమూరు సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో రాఖీ పుష్పాలు ఆకట్టుకుంటున్నాయి. గులాబీ, పర్పుల్ రంగుల్లో కనువిందు చేస్తున్నాయి. రాఖీ పండుగకు రెండు రోజుల ముందు పూసిన ఈ పూలను చూసిన పలువురు ఇవి నేచురల్ రాఖీలని అంటున్నారు. మార్కెట్‌లో లభించే ఖరీదైన కృత్రిమ రాఖీల కంటే బాగున్నాయని చెబుతున్నారు.

- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్





రాఖీ పూల ఆకారంలో పూసిన పుష్పాలు

కష్టపడి చదివితే ఉత్తమ భవిష్యత్ లభిస్తుంది : ఎస్ఐ

భూత్పూర్, ఆగస్టు 17: బాలికలు కష్టపడి చదివితే ఉత్తమ భవిష్యత్ లభిస్తుందని భూత్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్ సూచించారు. మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ సురక్షా పోలీస్ కళాబృందంతో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో, సురక్షా పోలీస్ బృందం కళాకారులు రాములు, జగదీష్, వరప్రసాద్, శ్రీనివాసులు, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

కొనసాగుతున్న జల విద్యుత్ ఉత్పత్తి

ఆత్మకూరు, ఆగస్టు17: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎగువ, దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో ఎగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో 1.30 మిలియన్ యూనిట్లు నాలుగు యూనిట్ల ద్వారా ఉత్పత్తి చేయగా.. దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఐదు యూనిట్ల ద్వారా 1.580 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ రామసుబ్బారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు ఎగువ, దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో 124 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగినట్లు ఆయన తెలిపారు.

జోగుళాంబదేవి ఆలయంలో సీఎం సోదరుడి పూజలు



అలంపూర్‌లో తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

అలంపూర్, ఆగస్టు 17: ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వర స్వామి వార్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శనివారం అలంపూర్‌కు చేరుకున్న వారికి ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద్‌శర్మ సాదర స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో గణపతిపూజ, అభిషేకాలు, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి శాలువాతో సత్కరించారు.




25, 26 తేదీల్లో రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు మక్సూద్‌బిన్ అహ్మద్‌జాకీర్

- పాల్గొననున్న 500 మంది క్రీడాకారులు
- 21న ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక
- జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు మక్సూద్‌బిన్ అహ్మద్‌జాకీర్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 17 : జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26వ తేదీల్లో రాష్ట్రస్థాయి అండర్-16 బాల, బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు మక్సూద్‌బిన్ అహ్మద్‌జాకీర్ వెల్లడించారు. శనివారం స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టోర్నీలో 17 జిల్లాల జట్లు పాల్గొంటాయని, 500 మంది క్రీడాకారులు, ఆఫీషియల్స్ హాజరవుతారని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. బాస్కెట్ మైదానంతో పాటు ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 21న ఉదయం స్టేడియంలో ఉమ్మడి జిల్లా ఎంపికలు ఉంటాయని తెలిపారు. 1-1-2008 తరువాత పుట్టిన వారు ఎంపికలకు అర్హులని, ఆసక్తి గల క్రీడాకారులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. 25వ తేదీ ఉదయం 10 గంటలకు టోర్నీ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ సలహాదారులు ఏపీ జితేందర్‌రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, మునిసిపల్ చైర్మన్ హాజరుకానున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో టోర్నీని విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. కలకత్తాలో నవంబరు 29వ తేదీ నుంచి డిసెంబరు 5వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టును ఎంపిక చేస్తామని తెలిపారు. సమావేశంలో చైర్మన్ మీర్ అర్షద్‌అలీ, ప్రధాన కార్యదర్శి నసురుల్లా హైదర్ మహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్‌ఖలీద్ అలీ, జాయింట్ సెక్రటరీలు మహ్మద్ ఇలియాజ్, గోపాలకృష్ణ, కోచ్ ఖలీల్ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో
సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

ఎర్రవల్లి, ఆగస్టు 17: రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి చెందింది. ఈ ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ధర్మవరం స్టేజీ సమీపంలో 44వ జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకున్నది. కోదండాపురం ఎస్‌ఐ స్వాతి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాకు చెందిన లిఖితరెడ్డి(23), కర్నూలుకు చెందిన తరుణ్ హైదరాబాద్‌లోని గూగుల్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. తమ స్వస్థలాలకు కర్నూలు, నంద్యాలకు వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ధర్మవరం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను అతి వేగంతో బైక్ ఢీకొనడంతో లిఖిత రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, తరుణ్ గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. లిఖితరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలుకు తరలించారు. మృతురాలి తండ్రి రాజగోపాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

భూత్పూర్, ఆగస్టు 17: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది ఎస్‌ఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి బిజినేపల్లి మండలంలోని వెలుగొండ గ్రామానికి చెందిన తుంగస్వామి (33) అనే వ్యక్తి తన అన్న అయిన తుంగ ఎల్లయ్య అనారోగ్యంతో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అన్నను చూడడానికి ఈ నెల 13వ తేదీన తన మోటారు సైకిల్‌పైన వెలుగొండ గ్రామం నుంచి బయలుదేరి వెళుతున్న సమయంలో భూత్పూర్ మండలంలోని కప్పెట గ్రామ స్టేజీ దగ్గర అదుపు తప్పి మోటారు సైకిల్‌పై నుంచి కింద పడి తీవ్రగాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని అన్న అయిన తుంగ వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపాడు.

చికిత్స పొందుతూ
మరో కూలీ మృతి

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 17 : చికిత్స పొందుతూ మరో కూలీ మృతి చెందింది. రెండు రోజులుగా మృత్యువుతో పోరాడిన అనిత (33) కోలుకోలేక శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ నెల 15న ఉండవల్లి గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. కర్నూలు జిల్లా ఈ. తాండ్రపాడు గ్రామానికి చెందిన 17 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని కంచిపాడు గ్రామంలో ఓ పొలంలో కూలి పని చేసేందుకు రోజులాగే బయలుదేరారు. 44వ జాతీయ రహదారిపై వరసిద్ధి వినాయకపల్లి మిల్లు వద్ద వెనుక నుంచి ఒక కంటైనర్ ఆటోను ఢీకొనడంతో డ్రైవర్ నరసింహులుతో సహా 16మంది గాయపడ్డారు. సంఘటన స్థలంలో లక్ష్మీదేవి మృతిచెందగా, చికిత్స పొందుతూ అదే రోజు రమాదేవి మృతి చెందింది. మరుసటి రోజు ప్రియాంక మృతి చెందారు. మృత్యువుతో పోరాడుతూ శనివారం అనిత మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. వరుస మృతులతో ఇ. తాండ్రపాడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పిడుగు పాటుకు
పశువుల కాపరి దుర్మరణం

అచ్రాంబాద్, ఆగస్టు 17 : పిడుగుపాటుకు గురై ఓ పశువుల కాపరి దుర్మరణం చెందిన దుర్ఘటన నాగర్‌కర్నూలు జిల్లా పదర మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్నది. పదర గ్రామానికి చెందిన కొయ్యల చిన్న లింగయ్య(55) తన సొంత పశువులతో పాటు, ఇతరుల పశువులను కాస్తూ ఉంటాడు. శనివారం ఉదయం యథావిధిగా గ్రామ సమీప అటవీ ప్రాంతానికి పశువుల మందను మేత కోసం తీసుకెళ్లాడు. సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చిన్న లింగయ్యకు సమీపంలోనే పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం చిన్నలింగయ్య ఇంటికి రాకపోడంతో గ్రామస్థులు పశువులు మేత కోసం వెళ్లే ప్రాంతాన్ని గాలించారు. ఈ క్రమంలో నక్కల గుట్ట ప్రాంతంలో చిన్న లింగయ్య విగతజీవిగా కనిపించాడు. పిడుగు పడి మృతి చెందినట్లుగా గ్రామస్థులు నిర్ధారణకు వచ్చారు. మృతుడికి భార్య బాల్‌చంద్రమ్మ, కుమారులు విష్ణు, అంజి, కుమార్తె పద్మ ఉన్నారు.

తిరుమలాపూర్‌లో 24 మేకలు మృతి

అచ్రాంబాద్ మండల పరిధిలోని టీకే తిరుమలాపూర్ సమీప అడవిలో పిడుగు పడి 24 మేకలు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన నల్ల శ్రీశైలం అనే వ్యక్తి తనకున్న మేకలను అడవిలో మేపటానికి తీసుకుపోయారు. ఈ సమయంలో వర్షం రావడంతో ఒక చెట్టు వద్దకు మేకలన్ని చేరుకున్నాయని, ఆ సమయంలో పిడుగు పడి 24 మేకలు మృతి చెందినట్లు బాధితుడు శ్రీశైలం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.





రాష్ట్రస్థాయి పోటీలకు జడ్చర్ల విద్యార్థినులు



రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు

జడ్చర్ల, ఆగస్టు 17 : రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా టీం పక్షాన బాదేపల్లి బాలుర జడ్పీహెచ్ఎస్‌లోని ఐదుగురు విద్యార్థినులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ శనివారం తెలిపారు. ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో 10వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా ఫుట్‌బాల్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. జిల్లా టీంకు పాఠశాలకు చెందిన విద్యార్థినులు దివ్య, విజేత, సునీత, ఆర్తి, నిఖితలు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పీడీ రామ్‌కల్యాణ్, ఉపాధ్యాయులు గోపాల్, ఇబ్రహీం, సునీల్, ఉపాధ్యాయులు అభినందించారు.

అధికారుల అండ.. సాగుతున్న దందా

● పట్టపగలే తరలిపోతున్న ఇసుక



ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుక

మిడ్జిల్, ఆగస్టు 17 : మండలంలోని నిత్యం ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని రైతులు పదే పదే చెబుతున్నప్పటికీ నియంత్రించాల్సిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరిసున్నారు. కొన్ని రోజులుగా రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే శనివారం పట్టపగలే ప్రభుత్వ పనిపేరుమీద అక్రమంగా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో పలు గ్రామాలకు చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు సొంత ఇంటి పనులకు ఇసుకను తరలిస్తే పట్టుకొని కేసులు నమోదు చేసే అధికారులు పట్టపగలే ఇసుకను పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని మండలంలోని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తీసుకొని, అందుకు సహకారమందించే అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న పాడి రైతులు

కల్వకుర్తి, ఆగస్టు 17 : పాడి రైతులకు పెండింగ్ పాల బిల్లులను తక్షణమే అందించాలని పాల రైతుల రాష్ట్ర నాయకుడు కిషోర్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌కు పాలశీతలీకరణ కేంద్రంలో డీడీకి పాడి రైతులు వినతి పత్రాలను సమర్పించారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ పాల రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కల్వకుర్తిలోని వినతి పత్రాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ నెల 31వ తేదీలోపల అన్ని బిల్లులు చెల్లించకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. విజయ డెయిరీని రక్షించుకోవాల్సిన బాధ్యత పాల రైతులపై ఉందన్నారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించి పెండింగ్ బిల్లులను, నాలుగు రూపాయల ప్రోత్సాహకాన్ని వెంటనే విడుదల చేసి పాడి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి, యాదగిరి తదతర పాల రైతులు పాల్గొన్నారు.

కూలిన మట్టిమిద్దె



కూలిన మట్టి మిద్దెను చూపుతున్న దంపతులు

కందనూలు, ఆగస్టు 17: నాగర్‌కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామానికి చెందిన కేశ టాకయ్య అనే రైతు మట్టి మిద్దె కూలి తృటిలో పెను ప్రమాదం తప్పిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామానికి చెందిన కేశ టాకయ్య భార్య లింగమ్మ కుటుంబ సభ్యులతో ఇంట్లో ఉన్నారు. అంతకు ముందే ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. భార్యాభర్త, పిల్లలు ఇంట్లో ఉన్నారు. మట్టి మిద్దె కూలిపోతుందో అనే అనుమానంతో కుటుంబ సభ్యులు ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. వచ్చిన అర్ధగంట లోపలే మట్టి మిద్దె పైకప్పు కూలి నేలమట్టమైంది. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాములు, మాధవరెడ్డిలు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి ఫోన్‌లో సమాచారమందించారు. దీంతో స్పందించిన ఆయన కేశ టాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించేందుకు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కత్తె బాలయ్య, దండు బాలస్వామి, బండారు అమృతయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ముగిసిన పంచాయతీరాజ్ సంఘటన శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న రాజీవ్ గాంధీ సంఘటన ప్రతినిధులు

మన్ననూర్, ఆగస్టు 17: కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపట్టే విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆర్‌జీపీఆర్ఎస్ జాతీయ సమన్వయకర్త కిరణ్ ముగబస అన్నారు. అచ్రాంబాద్ మండలం మన్ననూరు పర్యావరణ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ పంచాయతీ సంఘటన రెండు రోజుల శిక్షణ తరగతులు శనివారం రాత్రి ముగిసాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ చట్టాలను తెలుసుకొని ప్రజా క్షేత్రం ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించే విషయంపై మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, స్థానిక కార్యకర్తలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ , జోనల్ కోర్డినేటర్ జావేద్, జిల్లా చైర్మన్ చత్రూనాయక్ పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా పనులు ప్రారంభించిన అధికారులు



రోడ్డు సాధన కమిటీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న అధికారులు

తెలకపల్లి, ఆగస్టు 17 : రోడ్డు కోసం రిలే నిరాహార దీక్ష పోరాట ఫలితంగా కార్వంగ, జమిస్తాపూర్ పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని గత రెండు రోజులుగా రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు కొన సాగిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా దిగివచ్చిన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్‌తో వెంటనే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు సాధన కమిటీ కన్వీనర్ నందిపేట భాస్కర్ మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా వివిధ కారణాలతో మంజూరైన రోడ్డును పనులు ప్రారంభించకపోవడంతో అధికారులను, ప్రజాప్రతినిధులు అనేక సార్లు విన్నవించినా ఫలితం లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన మూడు గ్రామాల వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు, యువకులు ప్రతి ఒక్కరికి రోడ్డు సాధన కమిటీ తరఫున కృతజ్ఞత తెలిపారు. ఈ దీక్షకు సంబంధిత అధికారి డీఈ గోవిందనాయక్ హామీ ఇవ్వడంతో దీక్షను విరమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గోపాస్‌లక్ష్మణ్, సీనియర్ నాయకులు విజయ్‌గౌడ్, రామకృష్ణ, పదవ వార్డు మాజీ మెంబరు మామిళ్లపల్లి లక్ష్మీ, బీఎస్పీ మండల నాయకులు బాలనాగయ్య, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, ఆగస్టు 17 : మండలంలోని నందివడ్డెమాన్‌లోని శనీశ్వర స్వామికి భక్తులు శనివారం శనిత్రయోదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనిత్రయోదశి నాడు స్వామికి నల్లని దుస్తులు ధరించి నల్లని వస్త్రం, నువ్వుల నూనె, జిల్లెడు పూలు వంటి సామగ్రితో ప్రత్యేక పూజలు చేసి ప్రదక్షిణలు చేస్తే సర్వ శనిదోషాలు పోతాయని ఆలయ ప్రధాన అర్చకుడు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. శనిత్రయోదశి సందర్భంగా ఆలయానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు తెలిపారు. అర్చకులు శాంతికుమార్, ఉమ్మయ్య, కమిటీ సభ్యులు వీరశేఖర్, గోపాల్‌రెడ్డి, ప్రభాకరాచారి ఉన్నారు.

బ్యాంకు దళారులతో రైతులు మోసపోతున్నారు..



ఊర్కొండపేట ఏపీజీవీ బ్రాంచి వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఊర్కొండ, ఆగస్టు 17: ఏపీజీవి బ్యాంకు దళారులతో రైతులు మోసపోతున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ అన్నారు. మండలంలోని ఊర్కొండపేట ఏపీజీవి బ్యాంకు వద్ద శనివారం బీజేపీ నాయకులు దళారి వ్యవస్థను రద్దు చేయాలని, అదేవిధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీజీవీ బ్యాంకులో అభం శుభం తెలియని రైతులను ఆసరా చేసుకుని దళారులు డబ్బులు దండుకొని మోసం చేస్తున్నారని విమర్శించారు. బ్యాంకులో దళారులు సైతం రైతులకు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణం పొందాలంటే దళారులను కలిసి చేతులు తడిపితే రుణం పొందుతున్నారని... ఇదే ఆసరాగా చేసుకుని దళారులు పెత్తనం చేస్తున్నా ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ ధర్నాలో బీజేపీ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, రాజనారన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అరవింద్ గౌడ్, మహేందర్, రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ



మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల కిచెన్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

కందనూలు, ఆగస్టు 17 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం జిల్లా వైద్యాధికారిని స్వరాజ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె పాఠశాలలోని కిచెన్ గదిలోకి వెళ్లి ఆహార పదార్థాల నాణ్యతను, పరిశుభ్రతను పర్యవేక్షించి తగు సూచనలు, సలహాలు చేశారు. అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ పి.నరసింహ, ఎంపీహెచ్ ఈవో షఫోద్దీన్, డీపీవో రేణయ్య, రాజావర్ధన్‌రెడ్డి, ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ రుణమాఫీ చేయాలి'

తెలకపల్లి, ఆగస్టు 17 : రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని ఇంకా లక్షల మంది రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ కూడా రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం తెలకపల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కొంతమంది రైతులు ఆన్‌లైన్‌లో ఆధార్‌కార్డుల్లో పేర్లు తప్పిదాల వల్ల రుణమాఫీ కాలేదని అలాంటి వారందరికీ రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, సీపీఎం మండల కమిటీ సభ్యులు గోపాస్‌లక్ష్మణ్, సీపీఎం సీనియర్ నాయకులు ముకురాల విజయ్‌గౌడ్, హుసేన్, భోగరాజు, లక్ష్మయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి సన్మానం

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 17 : ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి శనివారం శ్రీశైలం దేవాలయం వెళుతూ మార్గంమధ్యంలో కల్వకుర్తిలోని పట్టణ హ్యూమన్‌రైట్స్ అధ్యక్షుడు గోవిందు శ్రీనివాస్ ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత విశేషాలు, ఇక్కడ నెలకొన్న సమస్యలను ఎమ్మెల్సీకి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, కార్యదర్శి శ్రీధర్, రైస్‌మిల్ అసోసియేషన్ నాయకులు దర్శిసాయిరాజ్, గోవింద్‌కృష్ణయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను అభివృద్ధిలో నడిపించాలి



కోదండరాంను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందంగౌడు

కల్వకుర్తి టౌన్, ఆగస్టు 17 : విద్యా వ్యవస్థను అభివృద్ధిలో నడిపించాలని ఎమ్మెల్సీ కోదండరాంను కోరినట్లు కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందంగౌడు, ప్రొఫెసర్ ఎస్కే. మహమ్మద్ తెలిపారు. శనివారం వారు హైదరాబాద్ లోని టీజేఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కోదండరాంను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆయనతో మాట్లాడినట్లు వివరించారు. ఆయన త్వరలోనే మంత్రిపదవి కూడాఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

తక్షణం ఉరి తీయాలి

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యాల చెన్నయ్య
- జిల్లా వ్యాప్తంగా అత్యవసర కేసులు మినహాయించి వైద్య సేవల నిలిపివేత
- నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ

నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి అమానుషంగా హత్య చేసిన వారిని తక్షణం ఉరి తీయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యాల చెన్నయ్య డిమాండ్ చేశారు. కోల్‌కతా సంఘటనను నిరసిస్తూ శనివారం జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిపివేశారు. అత్యవసర కేసులను డాక్టర్లు పరిశీలించారు. జిల్లా కేంద్రంలో నేషనల్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వ డాక్టర్ల సంఘం జూనియర్ డాక్టర్ల అసోసియేషన్, స్టాఫ్‌నర్సు, ల్యాబ్‌టెక్నీషియన్స్, మెడికల్ షాపులు, సీనియర్ డాక్టర్లు, మెడికోల ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతూ మహిళా డాక్టర్‌పై అమానవీయంగా వ్యవహరించి అత్యాచారంతో పాటు హత్య చేసిన నిందితులను ఇంత వరకు అరెస్టు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే డాక్టర్లకు రక్షణ లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సంఘటనలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు పోలీస్ శాఖ స్పందించకపోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. మహిళా డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన వారిని తక్షణం ఉరి తీయాలని డాక్టర్ చెన్నయ్య డిమాండ్ చేశారు. ప్రొఫెసర్లు డాక్టర్ నరహరి, సుప్రియ, రమేష్ చంద్ర, రాజేష్‌గౌడ్, భానుప్రకాశ్‌రెడ్డి, శివాణి, శ్రీవిద్య, రోహిత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి వైద్య సిబ్బంది నిరసన

● బిజినేపల్లి: కోల్‌కత్తాలో పీజీ విద్యార్థిపై జరిగిన అమానుష ఘటనకు వ్యతిరేకంగా శనివారం మండలంలోని పాలెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదంటే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డెంటల్ డాక్టర్ సత్యలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది అశోక్ రెడ్డి, శ్రీశైలం, మౌలాలి, రామకృష్ణ, సుజాత తదితరులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు



నాగర్‌కర్నూల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య విద్యార్థులు

● కొల్లాపూర్: కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ శనివారం కొల్లాపూర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ డాక్టర్లు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు నిరసన తెలియజేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గ డాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడారు. మహిళా డాక్టర్లపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కొల్లాపూర్ డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ బిల్ల యాదగిరి, డాక్టర్ దిలీప్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ షాహీద్, డాక్టర్ అనిల్, ఫార్మాసిస్టు జీకే.వెంకటేశ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే, వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ పట్టణంలో మాతాశిశు ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది నిరసన తెలియజేశారు. ఆమె చిత్ర పటం ముందు కొవ్వొ త్తులతో నివాళులర్పించారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రం సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.



అమ్రాబాద్ సివిల్ ఆస్పత్రి వద్ద విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగిన ఓపీ సేవలు

కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన దుండగులను శిక్షించాలని దేశవ్యాప్తంగా వైద్యులు 24గంటలపాటు సమ్మె చేపట్టినా కొల్లాపూ ర్‌లో రోగులకు ఎలాంటి అవాంతరాలు కలుగకుండా వై ద్య సేవలు కొనసాగాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో శనివా రం 290మంది రోగులకు వైద్యులు ఓపీ ద్వారా వైద్య సేవలందించారు. ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు సమ్మెలో భాగంగా నల్లబ్యాడ్జీలు ధరించి వైద్యు లు, వైద్య సిబ్బంది నిరసన తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం ఆదేశానుసారం యథావిధిగా వైద్య సేవలు కొనసాగాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

విధులు బహిష్కరించిన వైద్య సిబ్బంది

అమ్రాబాద్: వైద్యురాలి హత్య అత్యాచార సంఘటనను నిరసిస్తూ అమ్రాబాద్ ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ఠమైన భద్రతా చర్యలను తీసుకోవాలిని వారు డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యకు కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వైద్యాధికారి అమర్ సిబ్బంది పాల్గొన్నారు.

● కల్వకుర్తి: వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని తక్షణమే ఉరి తీయాలని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం డిమాండ్ చేశారు.

కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై దాడులకు నిరసనగా బిజినేపల్లి బంద్



అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ సంఘాల సభ్యులు

బిజినేపల్లి, ఆగస్టు 17 : బంగ్లాదేశ్‌లో మైనార్టీలో ఉన్న హిందువులపై అక్కడి మెజార్టీ ప్రజలు ముస్లింలు దాడులు చేసి చంపేయడాని తీవ్రంగా నిరసిస్తూ బిజినేపల్లి, పాలెం గ్రామాల్లో శనివారం ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బీజేపీ, బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, అయ్యప్ప కమిటీ సభ్యులు, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు, ఏబీవీపీ, హిందువులు అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కాషాయం జెండాలు పట్టుకొని ప్రధాన రోడ్డు వెంట భారీ ర్యాలీ తీశారు. అనంతరం బీజేపీ నాయకుడు ఊర్కొండ రఘుబాబు మాట్లాడుతూ ఏ మతానికి చెందిన వారికైనా భారతదేశంలో స్వేచ్ఛగా జీవించే అవకాశం కల్పిస్తుంటే, మతోన్మాదం మత్తులో జోగుతున్న బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి దేశాల్లో హిందువులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటి రాజేందర్ గౌడ్, నారాయణాచారి, నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాగి సత్యనారాయణ, పులేందర్ రెడ్డి, కావలి రాములు, లక్ష్మీనారాయణ, శివలింగం, కుమ్మరి శ్రీను, భూపతి సాగర్, పిట్టల సురేష్, నరసింహ, కంపిండ్ల శేఖర్, శ్రీనివాస్‌జీ, రవిసాగర్, యశ్వంత్, తిరుపతయ్య ఉన్నారు.

మతోన్మాద దాడులను ఖండించాలి

అచ్చంపేటటౌన్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మతోన్మాద మూక దాడులకు నిరసనగా పట్టణంలో హిందూ సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అచ్చంపేట బంద్ శనివారం విజయవంతమైంది. పట్టణంలోని భ్రమరాంబ ఆలయం నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున్న హిందువులు పాల్గొని హిందువులపై మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మతో పలువురు మాట్లాడారు. మావనత్వాన్ని మరిచి హిందువులపై దాడులు చేస్తున్న వాళ్ళను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు బాలాజీ, గోపాల్, బజరంగ్‌దళ్ పట్టణ నాయకుడు శివచంద్ర, నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్నాసాధ్ మహారాజ్ భోగీలో పాల్గొన్న ఎమ్మెల్యే



బోనంతో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, ఆగస్టు 17 : మండల పరిధిలోని సిలోనిబావితండాలో శనివారం నిర్వహించిన మున్నాసాధ్ మహారాజ్ భోగి పండుగలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులకు ఎమ్మెల్యే పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గిరిజన వేషధారణ ధరించిన ఎమ్మెల్యే సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకుని స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తానని పేర్కొన్నారు. నాయకులు సంజీవ్‌కుమార్, అలీ, వరప్రసాద్‌రెడ్డి, మంగ్లీ, లక్ష్మణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

తీజ్ ఉత్సవాలు ప్రారంభం

కల్వకుర్తి, ఆగస్టు 17 : కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్‌షిప్ గిరిజన సంఘం భవనం దగ్గర కౌన్సిలర్ హమ్లీ హనుమానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాలను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు, నాయకులు శంకర్‌నాయక్, దాస్యనాయక్, చందునాయక్, దేవిలాల్‌చౌహాన్, శ్రీనునాయక్, లక్ష్మణ్‌నాయక్, జితేందర్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యుడి మృతి

చారకొండ: మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బాలస్వామి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

'పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగుభూములు ఇవ్వాలి'

పెంట్లవెల్లి, ఆగస్టు 17: పేదలందరికీ ఇంటి స్థలాలు, సాగు భూములు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జటప్రోలు, గోప్లాపూర్, వెంగంపల్లితండా, పెంట్లవెల్లి గ్రామాల్లో అసైన్‌మెంట్ భూములను పేదలందరికీ పంచాలని వారు అన్నారు. సీపీఎం నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, ఎల్లగౌడ్, తిమ్మస్వామి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య నివారణకు చర్యలు

కొల్లాపూర్, ఆగస్టు 17 : కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో మిషన్ భగీరథ నీరు సరఫరా కాని నివాస గృహాలను మునిసిపల్ ఏఈ హైమావతితో కలిసి కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మునిసిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నూతనంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకుడు బొరెల్లి మహేష్ తెలిపారు. వార్డులో ప్రజలకు మిషన్‌భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని మునిసిపల్ ఏఈ హైమావతి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



కేక్ కట్ చేసి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి నిర్వహించుకుంటున్న గౌడ సంఘం నాయకులు

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 17 : పెద్దకొత్తపల్లిలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను మండల జైగౌడ ఉద్యమం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దకొత్తపల్లిలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జైగౌడ ఉద్యమ నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జైగౌడ ఉద్యమ జిల్లామహిళా విభాగం అధ్యక్షుడు ప్రగతిగౌడ్, జిల్లా నాయకులు కాటమోని హరీష్‌గౌడ్, మండల అధ్యక్షుడు తమటం యుగేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చక్రధర్‌గౌడ్, నాయకులు గుండ్రాతి సత్యంగౌడ్, కట్ట వంశీగౌడ్, రాజుగౌడ్, కాటమోని శ్రీధర్‌గౌడ్, రమేష్‌గౌడ్, రామన్‌గౌడ్, నవితరాజీగౌడ్, బాలమణి, సౌందర్య, సురేందర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, జ్యోతిగౌడ్, వెంకటేశ్‌గౌడ్, పరమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి'

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 17 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ శ్రేణులు ప్రజలను రాజకీయంగా సామాజికంగా చైతన్యం చేస్తూ సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలో మండల సమితి నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన దుయ్యబట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.నరసింహ, మండల కార్యదర్శి బొలెద్దుల శ్రీనివాసులు, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు తుపాకుల వెంకటేశ్, నాయకులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రుణమాఫీ ఎప్పుడు చేస్తారో నిర్ణీత తేదీని ప్రకటించాలి'

కల్వకుర్తి, ఆగస్టు 17 : రుణమాఫీకి అర్హులైన రైతులందరికీ తక్షణమే వర్తింప చేయాలని జిల్లెల గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రుణమాఫీ అయిన రైతులు సంతోషపడుతున్నారని కానీ రైతులు బాధపడుతున్నారని పేర్కొన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులకు ఎప్పటి వరకు రుణం మాఫీ చేస్తారో ఒక నిర్దిష్టమైన తేదీ ప్రభుత్వం ప్రకటించాలన్నారు.

వ్యాధులు రాకుండా పరిశుభ్రత పాటించాలి

లింగాల, ఆగస్టు 17 : విద్యాలయాలు, వసతి గృహాల్లో పరిశుభ్రతను పాటిస్తే రోగాలు దరిచేరవని జిల్లా వైద్యాశాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించి పాఠశాలలో ఉన్న వంట గదులు, పరిసరాలను, వండిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. వైద్యాధికారులు శివశంకర్, అనిల్, ప్రశాంత్, పాఠశాల ఎస్‌వో శారద పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు



మాజీ ఎంపీ రాములుకు స్వీట్లు తినిపిస్తున్న నాయకులు

వంగూరు, ఆగస్టు 17: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు శనివారం మండలంలోని వంగూరుగేటు వద్ద వైపీ ఫంక్షన్‌హాలులో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి మాజీ ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములుకు బీజేపీ శ్రేణులు రాములుతో కేక్ కట్‌చేయించి జన్మదిన శుభకాంక్షలు తెలిపి సంతోషాన్ని పంచుకున్నారు. గాజర మాజీ ఉపసర్పంచ్ చింతకుంట్ల సైదులు, రమేష్‌చారి, మల్లేష్, ఆనంద్‌రెడ్డి, సైదులు, అల్లె భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

బిజినేపల్లి, ఆగస్టు 17 : శ్రావణమాసంలో రెండవ శనివారం పురస్కరించుకొని మండలంలోని పాలెం వెంకన్న స్వామి ఆలయంలో భక్తులు ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆలయ ప్రధాన అర్చకుడు కొరవి రామానుజచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతం చేసిన, వినిన, తీర్థప్రసాదాలు తీసుకున్న సర్వ అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు వివరించారు. అనంతరం మహిళలు సామూహికంగా కుంకుమార్చనలు నిర్వహించారు. అర్చకులు కొరవి జయంత్ కుమార్, చక్రపాణి, అరవింద్, ఆలయ సిబ్బంది బాబయ్య, శివకుమార్ తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బల్మూరు, ఆగస్టు 17 : బల్మూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను సంబంధిత బాధితులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, కిట్టురెడ్డి, వలిగి వెంకటయ్య, ఫాజిల్, జమీల్, కూరాకుల సురేందర్, గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా రాఘవేందర్

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 17 : కల్వకుర్తి పట్టణంలోని వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా బాదం రాఘవేందర్ ఎన్నికైనట్లు శనివారం ఆర్యవైశ్యసంఘం భవనంలో సమావేశం నిర్వహించి నట్లు సంఘంసభ్యులు తెలిపారు. వాసవీక్లబ్ 2025 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, ఈ సమావేశానికి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు జూలూరు రమేష్‌బాబు హాజరై మాట్లాడారు. సామాజికసేవలు అన్నివర్గాల ప్రజలకు అందించాలని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడిని ఆయన కోరారు. అనంతరం శాలువా, పూలమాలతో నూతన అధ్యక్షుడ్ని సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు హరికృష్ణ, రమేష్, శివజగదీశ్వర్, శ్రీధర్, శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేయిస్తాం

అచ్చంపేటటౌన్, ఆగస్టు 17: భారీ వర్షాలను కాలనీలలో పాక్షికంగా దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయిస్తామని మునిసిపల్ కమిషనర్ శ్యాంసుందర్ అన్నారు. శనివారం పట్టణంలోని రాజీవ్ కాలనీలో భారీ వర్షాలకు దెబ్బతిన రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో భారీ వర్షాలకు డ్రైనేజీలు దెబ్బతిన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతయ్య, కౌన్సిలర్ సోమ్లా పాల్గొన్నారు.

'కస్తూర్బా పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ అరికట్టాలి'

కందనూలు, ఆగస్టు 17 : కస్తూర్బా పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్ అరికట్టాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులుకు వినతి పత్రం అందజేశారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండి పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 17 : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని తర్నికల్ గ్రామప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రాజేశ్వరి అన్నారు. శనివారం ఈ గ్రామంలో ఉపాధి పొందేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన పేద కుటుంబానికి చెందిన వారిలో ఇద్దరు చిన్నారులను వరుణ్‌తేజ్, చెంచులక్ష్మిలను గ్రా మానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తాళ్లసురేష్ ఆ కు టుంబంతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వం అందించే పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు.

ప్రతీ రైతుకు రుణమాఫి చేయాలి

ఉప్పునుంతల, ఆగస్టు17: పంట రుణం తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు రేవల్లి కాశన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రతీ రైతుకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డు, 2 లక్షలకు పైగా రుణం ఉంటే బ్యాంకులో డబ్బులు చెల్లిస్తేనే రుణమాఫీ అని షరతు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పంట రుణం తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని లేని పక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడుతామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా రక్షాబంధన్



ఒకరికొకరు రాఖీ కట్టుకుంటున్న విద్యార్థులు

తెలకపల్లి, ఆగస్టు 17 : మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకుని నేను నీకు రక్ష నాకు నువ్వు రక్ష మనమందరం దేశానికి రక్ష అంటూ స్లోగన్స్‌తో రాఖీ కట్టుకున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పట్టివేత

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 17 : కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ గ్రామంలో ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యాన్ని కల్వకుర్తి పోలీసులు పట్టుకుని శనివారం సీజ్ చేశారు. కల్వకుర్తి పట్టణ రెండవ ఎస్ఐ రాంచెందర్‌జీ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లికల్ గ్రామంలో శివకృష్ణ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ చేశాడన్నా పక్కాసమాచారంతో శుక్రవారం రాత్రిదాడి నిర్వహించినట్లు తెలిపారు. బియ్యాన్ని సీజ్‌చేసి పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకుని పంచానామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.